ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 14-06-2025 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశంలోని విమాన సము హంలో ఉన్న 34 బోయింగ్ 787 విమానాలను మరింత లోతైన భద్రత పర్యవేక్షణ కోసం డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ) ఆదేశించిందని పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ఈరోజు తెలియజేశారు.
2. ప్రధానమంత్రి నరేంద్రమోదీ రేపు సైప్రస్, కెనడా, క్రొయేషియా దేశాలకు ఐదు రోజుల పర్యటన నిమిత్తం బయలుదేరి వెళతారు.
3. నేడు ప్రపంచ దేశాలు భారత్ ను ఒక గమ్యస్థానంగా మాత్రమే కాకుండా, జ్ఞాన ప్రదాతగా చూస్తున్నాయని కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు.
4. ఇరాన్, ఇజ్రాయెల్ దేశాలు పరస్పరం క్షిపణి దాడులకు పాలుపడుతున్నాయి. ఈ దాడుల వల్ల ఇజ్రాయెల్ టెల్లవీ, జెరుసలెం, ఇరాన్ రాజధాని టెహ్రాన్ లో పేలుళ్లు సంభవించాయి.

**NAIDU AHMEDABAD PLANE CRASH**

దేశంలోని విమాన సము హంలో ఉన్న 34 బోయింగ్ 787 విమానాలను మరింత లోతైన భద్రత పర్యవేక్షణ కోసం డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ) ఆదేశించిందని పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్ మోహన్ నాయుడు ఈరోజు తెలియజేశారు. వాటిలో ఎనిమిదింటిని ఇప్పటికే తక్షణ అవసరంగా తనిఖీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సంఘటనపై దర్యాప్తును పర్యవేక్షించడానికి వివిధ రంగాలకు చెందిన ఉన్నత స్థాయి

నిపుణుల కమిటీని కూడా ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి ఈరోజు న్యూఢిల్లీలో మీడియాకు తెలిపారు. ఈ కమిటీకి హోం కార్యదర్శి చైర్మన్‌గా ఉంటారని ఆయన చెప్పారు.

(BYTE NAIDU)

ప్రమాదం జరిగిన వెంటనే, విమానం చుట్టూ జరిగే ప్రమాదాలను పరిశోధించడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరోను ఏర్పాటు చేశామని మంత్రి చెప్పారు. విమానం బ్లాక్ బాక్స్‌ను AAIB స్వాధీనం చేసుకుందని, ఇది విమాన ప్రమాద సమయంలో లేదా క్రాష్‌కు కొన్ని క్షణాల ముందు వాస్తవానికి ఏమి జరిగి ఉంటుందనే దానిపై లోతైన సమాచారాన్ని అందిస్తుందని ఆయన అన్నారు.

(BYTE NAIDU)

NSD

**PM VISIT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ రేపు సైప్రస్, కెనడా, క్రొయేషియా దేశాలకు ఐదు రోజుల పర్యటనకు బయలుదేరి వెళతారు. సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ ఆహ్వానం మేరకు, ప్రధానమంత్రి మోదీ రేపు సైప్రస్‌కు అధికారిక పర్యటన చేస్తారు. ఇది రెండు దశాబ్దాల తర్వాత భారత ప్రధానమంత్రి ఒకరు సైప్రస్‌కు చేసిన తొలి పర్యటన అవుతుంది. ఈ పర్యటనలో, ప్రధానమంత్రి అధ్యక్షుడు క్రిస్టోడౌలిడెస్‌తో చర్చలు జరుపుతారు .అనంతరం లిమాసోల్‌లో వ్యాపార దిగ్గజాలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఇది దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపరచుకోవడానికి మధ్యధరా ప్రాంతం యూరోపియన్ యూనియన్‌తో భారత్ సంబంధాలను బలోపేతం చేయడానికి రెండు దేశాలు కట్టుబడి ఉన్నాయని ఈ పర్యటన తెలుపుతుంది. తన పర్యటన రెండవ భాగంలో, కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీ ఆహ్వానం మేరకు, మోదీ జూన్ 16న G-7 శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనడానికి కెనడాలోని కననాస్కిస్‌కు వెళతారు. G-7 శిఖరాగ్ర సమావేశంలో ప్రధానమంత్రి పాల్గొనడం వరుసగా ఇది 6వసారి. ఈ సమ్మిట్ లో ప్రధాన మంత్రి G-7 దేశాల అధినేతలతో పాటు, ఇతర ఆహ్వానిత

దేశాలు, అంతర్జాతీయ సంస్థల అధిపతులతో ఇంధన భద్రత , సాంకేతికత ఆవిష్కరణలు , ముఖ్యంగా AI-ఆధారిత ఇంధన సంబంధాలు క్వాంటం సంబంధిత అంశాలపై అభిప్రాయాలను పంచుకుంటారు. సమ్మిట్ సందర్భంగా ప్రధానమంత్రి అనేక ద్వైపాక్షిక సమావేశాలను కూడా నిర్వహిస్తారు. తన పర్యటన చివరి భాగంలో , ప్రధాన మంత్రి మోదీ జూన్ 18న క్రొయేషియాకు వెళతారు. ద్వైపాక్షిక సంబంధంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తూ భారత ప్రధానమంత్రి ఒకరు క్రొయేషియాకు పర్యటించడం ఇదే తొలిసారి. అక్కడ మోదీ క్రొయేషియా ప్రధాని ఆండ్రేజ్ ప్లెన్కోవిక్ తో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు . అధ్యక్షుడు జోరాన్ మిలనోవిక్ తో సమావేశమవుతారు. కాగా ప్రధానమంత్రి క్రొయేషియా పర్యటన యూరోపియన్ యూనియన్ లోని భాగస్వాములతో బంధాన్ని మరింత బలోపేతం చేయడానికి భారత్ కట్టుబడి ఉందని తెలియచెబుతుంది.

NSD

**IAF- PARADE**

పహల్గామ్ ఉగ్రవాడ దాడి అనంతరం జరిపిన ఆపరేషన్ సిందూర్ భారత వైమానిక దళ అసమాన పరాక్రమానికి నిదర్శనమని భారత వైమానిక దళ చీఫ్ , ఎయిర్ చీఫ్ మార్షల్ A.P. సింగ్ అన్నారు. శత్రువుపై నిర్ణయాత్మకంగా , ఖచ్చితత్వంతో వేగంగా దెబ్బ తీయగల మన వైమానిక దళ సామర్థ్యాన్ని ఆపరేషన్ సిందూర్ నిరూపించిందని ఆయన అన్నారు. హైదరాబాద్ లోని దుండిగల్, ఎయిర్ ఫోర్స్ అకాడమీలో జరిగిన కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్ నుద్దేశించి ఆయన ఈ ఉదయం ప్రసంగించారు.

(Soundbyte- AP సింగ్)

MSL

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

**YOGA CONNECT-SUMMIT**

యోగా ద్వారా ప్రపంచ శ్రేయస్సు భారత్ ఆకాంక్ష అని ఆయుష్ మంత్రి ప్రతాప్ రావు జాదవ్ అన్నారు. ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన గ్లోబల్ యోగా సమ్మిట్ - యోగా కనెక్ట్ లో ఆయన మాట్లాడుతూ, మానవాళి ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వివిధ సవాళ్లను ఎదుర్కొంటోందని , ప్రపంచ శాంతి కోసం భారతదేశం నుండి ప్రపంచానికి యోగా ఒక వారసత్వ కానుక అని అన్నారు.

S/B- ప్రతాప్ రావు జాదవ్

యోగా మతం, లింగం భాష సరిహద్దులను అధిగమిస్తుందని , పిల్లల నుండి వృద్ధుల వరకు పేదల నుండి సంపన్నుల వరకు అందరికీ అందుబాటులో ఉంటుందని మంత్రి ఉద్ఘాటించారు. సంస్కృతి పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ , యోగా గురు రాందేవ్ , ఇతర ప్రముఖ వ్యక్తులు కూడా ఈ సమ్మిట్ కు హాజరయ్యారు.

NSD

**BRICS-VIETNAM**

వియత్నాం అధికారికంగా బ్రిక్స్‌లో భాగస్వామి దేశంగా చేరిందని బ్రెజిల్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ప్రపంచ వాణిజ్య విలువలో లోతుగా అనుసంధానమైన దినదినాభివృద్ధి కలిగిన ఆర్థిక వ్యవస్థగా , వియత్నాం ఆసియా వాణిజ్యంలో ఒక ముఖ్యమైన భాగస్వామ్య ఉందని బ్రెజిల్ మంత్రిత్వ శాఖ తన ప్రకటనలో పేర్కొంది. బ్రిక్స్ లో సభ్యత్వం పొందాలనే వియత్నాం సంసిద్ధత వ్యక్తం చేసిన తర్వాత , ఇప్పుడు 10వ బ్రిక్స్ భాగస్వామిగా మారిందని

రష్యన్ వార్తా సంస్థ స్పుత్నిక్ పేర్కొంది. రష్యాలోని కజాన్‌లో జరిగిన 2024 బ్రిక్స్ సదస్సులో నూతన భాగస్వాములను చేర్చుకోవడం జరిగింది. దీంతో బ్రిక్స్ దేశాల ప్రస్తుత భాగస్వాముల జాబితాలో వియత్నాం , బెలారస్, బొలీవియా, కజకిస్తాన్, క్యూబా, మలేషియా, నైజీరియా, థాయిలాండ్, ఉగాండా ఉజ్బెకిస్తాన్ ఉన్నాయి.

NSD

**MUMBAI-PRADHAN**

నేడు ప్రపంచ దేశాలు భారత్ ను ఒక గమ్యస్థానంగా మాత్రమే కాకుండా , జ్ఞాన ప్రదాతగా చూస్తున్నాయని కేంద్ర విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు. జరిగిన మహారాష్ట్రలో నెలకొల్పడానికి ఐదు విదేశీ విశ్వవిద్యాలయాలకు LOI (లెటర్ ఆఫ్ ఇంటెంట్) మంజూరు చేసే సందర్భంగా ముంబైలో ఏర్పాటుచేసిన ఒక వేడుకలో ఈరోజు మంత్రి ప్రసంగిం చారు. ఈ కార్యక్రమాన్ని వికసిత్ భారత్ ప్రయాణంలో ఒక మైలురాయిగా అభివర్ణించారు. విద్య దేశానికి సురక్షితమైన భవిష్యత్తును స్థిర పరుస్తుందని ఆయన ఉద్ఘాటించారు. మహారాష్ట్ర చాలా కాలంగా వాణిజ్యంలో, సాంకేతిక పరిజ్ఞానంలో అగ్రగామిగా ఉందని, ఇప్పుడు విద్యా రంగంలో కూడా అగ్రగామిగా నిలుస్తుందని ఆయన చెప్పారు.

NSD

**IRAN-ISRAEL WAR**

ఇరాన్, ఇజ్రాయెల్ దేశాలు పరస్పరం క్షిపణి దాడులకు పాల్పడుతున్నాయి. ఈ దాడుల వల్ల ఇజ్రాయెల్ లో టెలీ అలీవ్, జెరుసలెం, ఇరాన్ టెహ్రాన్ లో పేలుళ్ల సంభవించాయి. ఇరాన్‌పై కొనసాగుతున్న ఇజ్రాయెల్ దాడులకు ప్రతీకారంగా ఇరాన్ క్షిపణులు ఇజ్రాయెల్ లో అనేక ప్రదేశాలను లక్ష్యంగా చేసుకున్నాయి, ఈ దాడుల్లో కనీసం ముగ్గురు మరణించారు. డజన్ల కొద్దీ గాయపడ్డారు. మరోవైపు , ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్ సాయుధ దళాలకు చెందిన ఇద్దరు డిప్యూటీ కమాండర్లు మరణించారని ఇరాన్ మీడియా పేర్కొంది. మృతులను జనరల్ ఘోలంరేజా మెహ్రాబీ జనరల్ మెహదీ రబ్బానీగా గుర్తించారు. అయితే , ఇద్దరు కమాండర్లు

ఎప్పుడు మరణించారో స్పష్టంగా తెలియలేదు. నిన్నటి నుండి ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడుల్లో సీనియర్ సైనిక అధికారులతో సహా కనీసం 78 మంది మరణించారు. ఇరాన్ విమానాశ్రయాలు ఎయిర్ నావిగేషన్ కంపెనీ తదుపరి నోటీసు వచ్చే వరకు దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని విమానాలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఇజ్రాయెల్ బెన్ గురియన్ అంతర్జాతీయ విమానాశ్రయం కూడా మూసి వేశారు. టెహ్రాన్ ప్రతీకార దాడులను ఆపడానికి ఇజ్రాయెల్‌కు సహాయం చేయవద్దని ఇరాన్ అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ దేశాలను హెచ్చరించింది.

NSD

**IMD-WEATHER**

రాబోయే రోజుల్లో వాయువ్య భారతదేశంలో వేడిగాలులు పరిస్థితులు మెరుగుపడతాయని. భారత వాతావరణ శాఖ - IMD తెలిపింది ఈ సాయంత్రానికి పంజాబ్ , హర్యానా, ఢిల్లీ- NCR లోని కొన్ని ప్రాంతాలలో ఉరుములతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది. కాగా, ఈరోజు తీవ్రమైన వేడిగాలుల కారణంగా రాజస్థాన్ , పంజాబ్, హర్యానాలకు IMD ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

NSD

**WORLD TEST CHAMPIONSHIP: SA CHAMPION**

27 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత దక్షిణాఫ్రికా క్రికెట్ జట్టు 2025 లండన్ లోని లార్డ్స్ క్రికెట్ మైదానంలో జరిగిన ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్ లో ఆస్ట్రేలియా జట్టును ఓడించి టైటిల్ ను గెలుచుకుంది. ఎయిడెన్ మార్క్రమ్ 136 పరుగులు, కెప్టెన్ తెంబా బవుమా 66 పరుగులు సాధించడంతో దక్షిణాఫ్రికా జట్టు 282 పరుగుల లక్ష్యాన్ని నాల్గొవ రోజున చేధించింది. దక్షిణాఫ్రికాకు ఇదే మొదటి ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ షిప్ టైటిల్. కాగా, ఇదే మ్యాచ్ లో ఆ జట్టుకు చెందిన రబాడా మొత్తం 9 వికెట్లు తీసుకుని జట్టుకు విజయాన్ని చేకూర్చడంలో సహాయపడ్డారు.

NSD

**IH PRO LEAGUE INDIAVS AUSTRALIA:**

బెల్జియంలోని ఆంట్వెర్ప్‌లో జరిగిన భారత పురుషుల హాకీ జట్టు ఆస్ట్రేలియా చేతిలో 2-3 స్కోర్ తేడాతో ఓటమి పాలైంది. ఇది FIH ప్రో లీగ్ యూరోపియన్ లెగ్‌లో వరుసగా ఐదవ ఓటమి . భారత్ ప్రారంభంలో బలంగా కనిపించి నప్పటికి, ఫార్వర్డ్ అభిషేక్ రెండుసార్లు గోల్ చేయడంతో భారత్ కు 2-0 ఆధిక్యం లభించింది. అయితే , ఆస్ట్రేలియా దృఢ సంకల్పంతో తిరిగి వచ్చి , ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లో విజయాన్ని ఖాయం చేసుకుంది.

**NSD**

**ఎండ్**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి రేపు ఉదయం

7 గంటల 05 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

## NAIDU AHMEDABAD PLANE CRASH

Civil Aviation Minister K Ram Mohan Naidu today informed that Directorate General of Civil Aviation (DGCA) has given an order for extended surveillance of the 34 Boeing 787 planes which are currently present in the Indian aircraft fleet. He added that out of them eight have

already been inspected with immediate urgency. Briefing media in New Delhi today, the Minister informed that a high level committee experts from various sectors is also being formed to look into the investigation of the incident. He said that the Home Secretary will be the chairman of this committee.

**(BYTE NAIDU)**

The Minister said that immediately after the crash, Aircraft Accident Investigation Bureau, which was specifically formed to investigate accidents that happen around aircrafts, was mobilized. He added the AAIB has recovered the black box of the plane which is going to provide in depth insight into what would have actually happened during the crash or moments before the crash itself. Mr Naidu further stated that the response teams from all the concerned departments had been working on the ground to cut down the fire and remove the debris so that bodies could be sent to the hospital. He added that DNA testing is happening to identify victims and hand them over to families.

**(BYTE NAIDU)**

## IRAN-ISRAEL WAR

Israel and Iran exchanged missile strikes, with explosions heard in Tel Aviv, Jerusalem, and Tehran. Iranian missiles targeted sites across Israel, killing at least three people and injuring dozens, in retaliation for ongoing Israeli attacks on Iran. On the other hand, two deputy commanders of the Iranian Armed Forces' General Staff were killed in Israeli attacks, Iranian state media reported. The deceased were identified as General Gholamreza Mehrabi and General Mehdi Rabbani. However, it was unclear when exactly the two commanders were killed. Israel's attacks on Iran since yesterday have killed at least 78 people, including senior military officials. Iran's Airports and Air Navigation Company has announced the suspension of all flights nationwide until further notice. Israel's Ben Gurion International Airport is also closed. In a related development, Iran has warned the United States, United Kingdom, and France not to help Israel stop Tehran's retaliatory strikes. According to Iranian state media, Tehran will target military bases and ships located in the region if the three countries provide

support to Israel. Iran has also pulled out of the negotiations between Washington and Tehran on nuclear issue. Iran said the dialogue with the U.S. over Tehran's nuclear programme is meaningless after Israel's biggest-ever military strike. As per the media repors, Iran foreign ministry spokesperson Esmaeil Baghaei said that negotiations and allowing Israel to target Iran's territory can not go at the same time. Iran earlier accused the U.S. of being complicit in Israel's attacks, but Washington denied the allegation.

**BRICS-VIETNAM**

Brazil's Foreign Ministry has announced that Vietnam has officially joined BRICS as a partner country. The ministry's statement said that, as a dynamic economy deeply integrated into global value chains, Vietnam is an important player in Asia. The Russian news agency Sputnik reported that after expressing its desire to become a member of the global body, Vietnam has now become the 10th BRICS partner. The partner country category was created at the 2024 BRICS Summit in Kazan, Russia. The current list of partners includes, Vietnam, Belarus, Bolivia, Kazakhstan, Cuba, Malaysia, Nigeria, Thailand, Uganda, and Uzbekistan.

**MUMBAI-PRADHAN**

Union Minister of Education Dharmendra Pradhan has stated that the world today is looking at India not only as a destination, but as a knowledge partner. Addressing the LOI (Letter of Intent) Granting Ceremony of five foreign universities to establish campuses in Maharashtra, held today in Mumbai, he hailed the event as a milestone in the journey of Viksit Bharat and emphasised that education will ensure a secure future for the country. He asserted that Maharashtra has long been a leader in enterprise and knowledge, and will now emerge as a leader in the education sector as well.

During the programme, the University of Aberdeen (UK), University of York (UK), University of Western Australia (Australia), Illinois Tech (USA), and IED School of Design (Italy) were granted Letters of Intent to establish their campuses in the state of Maharashtra.

Maharashtra Chief Minister Devendra Fadnavis, Higher and Technical Education Minister Chandrakant Patil, British High Commissioner to India

Lindy Cameron, Consul General of Australia in Mumbai Paul Murphy, Consul General of the United States in Mumbai Mike Hankey, Consul General of Italy in Mumbai Walter Ferrara, representatives of all five universities, officials from CIDCO and the University Grants Commission (UGC), and several other dignitaries were present on the occasion.

**YOGA CONNECT-SUMMIT**

AYUSH Minster Pratap Rao Jadhav today said that Yoga represents India's aspiration for global well-being. Speaking at the Global Yoga Summit - Yoga Connect in New Delhi, he said that Humanity is presently facing various challenges across the world and added that Yoga is a gift and legacy from India to the world for a global peace.

**S/B- PRATAP RAO JADHAV(GNR MAIL)**

The Minister asserted that Yoga transcends the boundaries of religion, gender, and language and is accessible to all, from children to the elderly and from the impoverished to the affluent. He cited government body's survey that over the past decade, 33 percent of individuals have engaged in Internatioanl Yoga Day event.

During the occasion, Minister for Culture and Tourism Gajendra Singh Shekhawat, Yoga Guru Ramdev and other Significant Personalities were also present. Yoga Connect is a global summit that brings together Yoga gurus, Policy makers, health specialists, celebrities and social media influencers from across the world. This summit aims to serve as a global platform for dialouge, collaboration and the exchange of ideas around the evolving landscape of yoga and wellness.

**PM VISIT**

Prime Minister Narendra Modi will embark on a five day tour to Cyprus, Canada and Croatia tomorrow. At the invitation of President of Cyprus, Nikos Christodoulides, Prime Minister Modi will pay an official visit to Cyprus tomorrow. This will be the first visit of an Indian Prime Minister to Cyprus in over two decades. While in Nicosia, Prime Minister will hold talks with President Christodoulides and address business leaders in Limassol. The visit will reaffirm the shared commitment of the two countries to

deepen bilateral ties and strengthen India’s engagement with the Mediterranean region and the European Union.

In the second leg of his visit, at the invitation of Prime Minister of Canada, Mark Carney, Mr Modi will travel to Kananaskis in Canada on 16th June to participate in the G-7 Summit. This would be Prime Minister’s 6th consecutive participation in the G-7 Summit. At the Summit, Prime Minister will exchange views with leaders of G-7 countries, other invited outreach countries and Heads of International Organisations on crucial global issues, including energy security, technology and innovation, particularly the AI-energy nexus and Quantum-related issues. Prime Minister will also hold several bilateral meetings on the side-lines of the Summit.

In the final leg of his tour, Prime Minister Modi will undertake an official visit to Croatia on 18th June. This will be the first ever visit by an Indian Prime Minister to Croatia, marking an important milestone in the bilateral relationship. Prime Minister will hold bilateral discussions with his Croatian counterpart Andrej Plenković and meet President of Croatia, Zoran Milanović. The visit to Croatia will also underscore India's commitment to further strengthening its engagement with partners in the European Union.

**Suparna/1157 hrs**

**MK MP-II**

**HYDERABAD-AIR FORCE-PARADE**

Indian Air Force Chief, Air Chief Marshal A P Singh has said the Operation Sindoor, launched after the Pahalgam terrorists attack, stands as a shining testament to the unparalleled prowess of the Indian Air Force. He said the operation demonstrated IAF's capability to deliver swift, precise and decisive blows to the enemy. Addressing the Combined Graduation Parade at the Air Force Academy at Dundigal near Hyderabad today, Mr Singh said operation Sindoor has showcased exponential coordination, synergy and integration within the armed forces.

Earlier, he reviewed the parade of 254 officials who completed the pre-commissioning training of flight cadets across various branches of the

Indian IAF. The ‘President’s Commission’ has been presented to the graduating trainees. Wings have been presented upon successful completion of training to the flight cadets of the IAF, officers of the Indian Navy, Indian Coast Guard and one officer from a friendly foreign country.

**<>M S Lakshmi/Hyderabad/MAIL/1115 hrs.**

**DAY IMD - WEATHER**

Heat Wave conditions are set to improve in the coming days over Northwest India. Talking to Akashvani News, Indian Meteorological Department - IMD scientist Naresh Kumar said the region will witness thunderstorm rainfall activity including over parts of Punjab, Haryana and Delhi-NCR in late evening. Meanwhile, the IMD has issued an orange alert for Rajasthan, Punjab and Haryana due to severe heat wave today.

**KGS EP-II 14-06-2025**

**WORLD TEST CHAMPIONSHIP: SA CHAMPION**

South Africa have clinched their first ICC title in 27 years, beating Australia to win the World Test Championship (WTC) final 2025 at Lord's Cricket Ground, London. Aiden Markram slammed a memorable century, and captain Temba Bavuma fought through injury to score a fifty, as South Africa chased down a daunting target of 282 on Day 4. It is the first WTC title for the Proteas. Kagiso Rabada starred with the ball, taking nine wickets in the match.

<><><>NET/1730 Hrs.